# Pattu Jyothi
# పట్టుజ్యోతి

తెలుగు & ఇంగ్లీష్ మాస పత్రిక

Vol. 17, Issue No. 9 | E-mail : pattujyothi67@yahoo.com | April 2015

Postal Regn. No.H/SD/297/15-18 | Postal Regn. No.70432/1998 | Price : 50 Paisa


## తొలిపలుకు

ఒంటరి అనేది బలహీనుడు అని, సంఘ సభ్యుడు అనేది బలవంతుడని మనము అనుకుంటాము. బలవంతుడు కావాలని ప్రతి ఒక్కరూ అనుకుంటారు. ప్రస్తుత సమాజంలో బలవంతుడుకే స్థానం, గౌరవం, మర్యాద. నిత్య జీవితములో ఎన్నో ఒడుదుడుకులు, సమస్యలు, సవాళ్ళు. ఈ చిక్కులను తొలగించి సుఖప్రదమైన జీవితం గడపడానికి వ్యక్తి, బలం సరిపోదు. సంఘ సమిష్టి బలం కావాలి. మనజాతిలో చాలామంది వివిధ ప్రాంతాలలో నివసిస్తూ ఉన్నారు,వారిని ఆధరణతో మన సంఘంలో సభ్యులుగా చేరునట్లు ప్రయత్నం చేయాలి. ఈ పనిని ఒక్క కార్యవర్గములోని సభ్యులే కాదు మనజాతి లోని ప్రతి ఒక్కరూ భాధ్యతతో ప్రయత్నం చేయాలి.అప్పుడే ఈ సంఘం బలంగా ఉండి తద్వారా మన జాతి అభివృద్ధి సాదించగలదని ఆశిస్తున్నాను. గ్రామ,జిల్లాల,రాష్ట్రాల సంఘ కార్యవర్గసభ్యులు అలసత్వాన్ని అడిగమించి, దృడసంకల్పంతో సంఘాన్ని బలోపేతము చెయ్యండి. సంఘ బలమే వ్యక్తి బలం! అందరమూ కలసి నడుద్దాం, మనతోపాటే మన జాతిని నడిపిద్దామ్!

**– అల్లంశెట్టి కేశవరావు, ప్రదాన సంపాదకులు**

## హైదరాబాద్ పట్టుసాలీ సంక్షేమ సంఘం

తే15/03/2015 ది న హైదరాబాద్ సంఘ శాఖ యొక్క కార్యవర్గ నిర్వాహక సమావేశం శ్రీ దుంపా మన్మధరావు గారి నివాసమందు సంఘ అధ్యక్షులు శ్రీ జల్లేపల్లి మురళీధరరావు గారి అధ్యక్షతన జరిగినిది. ఈ సమావేశమునకు హాజరైన సభ్యలందరూ వివాహపరిచయ వేదికను అత్యంత సమర్ధవంతముగా మరియు మన జాతి సభ్యులందరికి ఉపయోగపడునట్టు ఉండవలెనని సూచనలను చేసిరి. ఈ సూచనలను పరిగణలోకి తీసుకొని మన సంఘం యొక్క వెబ్ సైట్ ను తగు మార్పులు చేసేదమని సంఘ అధ్యక్షులు తెలిపిరి. సంఘ కార్యదర్శి శ్రీ అల్లంశెట్టి కేశవరావు హైదరాబాద్ శాఖ యొక్క కార్యకలాపాలను, ఆర్ధికపరిస్థితిని వివరిస్తూ వివాహ పరిచయ వేదిక కొరకు ఒక ప్రత్యేక వెబ్ సైట్ ‘‘పట్టుసాలీ సాధీ.కామ్ ‘‘ ప్రారంబిస్తే అది అందరికీ ఉపయోగపడుతుందని సూచన చేసిరి మరిమూ పట్టుజ్యోతి పత్రికను మరింత సమర్ధవంతముగా నడుపటకు మన సంఘ శాఖల యొక్క సభ్యులందరూ వారు చేస్తున్న కార్య కలపాల వివరములను పంపవలెనని మనవి చేసిరి. గతనెల తెలంగాణ ప్రభుత్వం వెనుకబడిన కులాల ఉత్తర్వు నెంబర్ 16 ను విడుదలచేసినది దానిని మన సంఘ సభ్యుల కొరకు ఈ సంచికలో ప్రచురిస్తున్నాము! ఈ కార్యక్రమమునకు సర్వశ్రీ అల్లంశెట్టి సత్యన్నారాయణ మూర్తి, దుంపా జనార్ధనరావు (నరసన్నపేట) గౌరవ అతిదులుగా పాల్గొనిరి. శ్రీ పాలిశెట్టి హేమశేఖర్ గారి ముగింపు దాన్యవాదల తీర్మానములతో సమావేశం ముగీసినది.

**– మాడుగుల హరి, కోశాధికారి**

## శంఖోత్సవం

తమినాదులోని, తంజావూరు జిల్లాలో, తిరుచెదవూర్‌కి ఒక ప్రత్యే కత ఉంది .కార్తికమాసంలో 1008 శంఖాలను ఊరేగింపుగా తీసి కొని వెళ్లి వాటిని నీటితో నింపి స్వామికి అభిషేకం చేయడం ఇక్కడే కుంభాబిషేకం జరిగింది.

యముని బారినుండి మార్కండేయుణ్ణి రక్షించే కథకూ ఈ క్షేత్రానికీ సంబంధం ఉంది. ఇక్కడ మూర్తిని ‘కాలసంహారమూర్తి’ అని పిలుస్తారు. యముడు, ఆ మూర్తికి ఎదురుగా ప్రతష్ఠింపబడ్డాడు. యమునిపై కరుణించి శంకరుడతనిని బతికించినట్లు కథ. కాల సంహారమూర్తి పాదాల కింద యముని మూర్తి, ప్రార్ధిస్తున్న మార్కండేయ విగ్రహాన్ని చూడవచ్చు.

జ్ఞానసిద్ధి కోసం బ్రహ్మ, శంకరుణ్ణి ప్రార్థించాడని, ఒక మారేడు బీజాన్ని ఇచ్చి ఇది ఎక్కడ మొలుస్తుందో అక్కడ తపస్సు చేయవల సిందని చెప్పాడని అదే ఈ స్థలమని, దీనిని బిల్వవనమని అంటారని కథ.

దేవాసురులు క్షీరసారాన్ని మథించగా అమృతం పుట్టిందని, దానినొక కుంభంలో ఉంచి స్నానానికి వెళ్లగా, ఆ కుంభం శివలింగాకారం ధరించిందని దీనిని అమృతలింగమని అంటారు మరొక కథ.

ఈ ఆలయంలో నూరు స్తంభాల మంటపం ఉంది. గర్భగృహం ఎదుట శంఖమంటపం ఉంది. ఇక్కడే 1008 శంఖాల నుంచి అమృత ఘటేశ్వరునకు ఆ నీటితో అభిషేకం చేస్తారు. మార్కండేయుడు కార్తిక మాసంలో ఉత్తరావర్త దక్షిణావర్త శంఖాలతో మొదట అభిషేకం చేశడని, దానికి గుర్తుగా ఈనాటికీ శంఖాభిషేకం చేస్తారు. ఆ మాసంలో ప్రతి సోమవారం, ఈ అభిషేకం ఉంటుంది. అమ్మవారి పేరు అభిరామ అమ్మీన్. ప్రత్యేకంగా ఈమెకొక ఆలయం ఉంది.

ఇక్కడొక కథ చెబుతారు. తంజావూర్ ప్రభువైన సర్ఫోజీరాజు ఒక రోజు రాగా అక్కడున్న అభిరామభట్టర్ అనే విద్వాంసుడు ధ్యానంలో ఉండగా ఈరోజు అమావాస్యయా లేక పూర్ణిమా అని అడిగాడు. కాని, ఆ రోజు అమావాస్యయే. ధ్యానమగ్నుడవడం వల్ల భట్టర్, ఈనాడు పున్నమి అని అన్నాడు. తరవాత పొరపాటు గ్రహించాడు. చితిని ఏర్పాటు చేసికొని

మంటల్లో అమ్మవారిపై శ్లోకాలతో అర్చించాడు. భక్తికి చలించి తన కార్ణాభరణాన్ని రాత్రి విసిరివేసింది. చిమ్మచీకటిరాత్రి వెన్నెల రాత్రి అయింది. అప్పటికే వంద శ్లోకాలు పూర్తయ్యాయి. రాజు, కవికి పాదాభి వందనం చేసి కానుకలు అర్పించాడు. శంఖాభిషేకం జరిగే రోజున ధర్మపురం అధీనానికి చెందిన పీఠాధిపతి పాల్గొంటాడు.

కుంగులీయ కలయ నాయనార్ అనే భక్తుడు, నిత్యధూపానికై ఉన్న డబ్బంతా ఖర్చుపెట్టాడు. భార్య, తన తాలిబొట్టును ఇచ్చి దీనినమ్మి దినవెచ్చాలు తీసుకొని రమ్మని భర్తతో చెప్పింది. దానినమ్మి ఆ డబ్బునూ ధూపానికై ఖర్చుపెట్టాడు. భక్తువానుడీతని భక్తికి మెచ్చి కనకవనర్షం కురిపించాడని అంటారు. ఈ భక్తుని విగ్రహం కూడా ఈ ఆలయంలో ఉంది. అట్లే కరినాయనార్ అనే భక్తుడు ఈ స్వామిని సేవించినవారిలో ఉన్నాడు. సూమరు 35 సంవత్సరాల వెనుక ఇటీవలనే అమృతపుష్కరిణిని పునరుద్ధరించారు. ఇందు మార్కండేయ తీర్థం, యమతీర్థం కాడా ఉన్నాయి. శిల్పకళాశోభితం కాకున్నా గర్భాలయం వెనుక కొన్ని శాసనాలున్నాయి. రాజరాజచోళుడు, విజయరాజేంద్రుడు, కృష్ణదేవరాయలు పునరుద్ధరణ కావించిన మహారాజులు. తిరుజ్ఞాన్ సంబంధర్, సుందరమూర్తి, సేక్కియార్, అరుణగినాథులు మొదలగువారు స్వామిని నోరార కీర్తించారు. చైత్రమాసంలో బ్రహ్మోత్సవాలు, కార్తిక మాసంలో అఖండ శివనామ స్మరణలతో దద్దరిల్లుతుంది.

**– దేవరకొండ శేషగిరిరావు**

## శ్రీరామనవమి

రామనవమి వస్తుందంటే తెలుగువారి లోగిళ్లలో సీతారాముల కళ్యాణోత్సవ సందడి కనిపిస్తుంది. ఆ రోజున దేశంలోని ఇతర ప్రాంతాల్లో శ్రీరామ జన్మోత్సవం జరిగితే ఒక్క తెలుగుతల్లి పుడమి మీద సీతారామకళ్యాణం వైభవోపేతంగా సాగడం అత్యద్భుతం, పరమ పవిత్రం. చైత్రమాసం శుక్లపక్ష నవమినాడు, మధ్యాహ్న వేళ, పునర్వసు నక్షత్రంలో సాక్షాత్తు ఆదినారాయణుడే, శ్రీరామునిగా దశరథమహారాజు, కౌసల్యాదేవి పుణ్యాలపంటగా అవతరించాడని శ్రీమద్రామాయణం, ధర్మ శాస్త్రాలూ చెబుతున్నాయి.

భారతదేశంలో అనేకప్రాంతాల్లో శ్రీరామనవమిని శ్రీరామ జన్మోత్సవంగా జరుపుతారు. ఆ రోజున ఉపవాసదీక్షతో రామపూజ, జాగరణం చేసి శ్రీరామ బంగారు ప్రతిమను దానమివ్వాలని, దీనిని ఒక వ్రతంగా ధర్మ, నిర్ణయసింధువు వంటి ధర్మశాస్త్రాలు నొక్కి చెబుతున్నాయి. కానీ, భద్రాద్రిలో అత్యద్భుతంగా,కనీవినీ ఎరుగని రీతిలో శ్రీసీతారామ కళ్యాణోత్సవం అత్యంత వైభవోపేతంగా జరగడం తెలుగువారి మహద్భాగ్యం.

భక్తుని కోసమే భగవంతుడున్నాడు. "యే యథామాం ప్రపద్యంతే తాం స్తథైవ భజామ్యహం"అని భగవద్గీతలో భగవా నుడు చెప్పాడు. ఎవరు ఏవిధంగా నన్ను ఆరాధిస్తారో, సేవిస్తారో వారిని నేను అదేవిధంగా సేవిస్తాను, భజిస్తాను అని భగవానుని అమృతపు వాక్కులు. అదేవిధంగా తానీషా పాలనాకాలంలో తహసీల్దారు అయిన కంచర్ల గోపన్న ఆ పదవిని సేవాభావంతో నిష్ఠగా నిర్వహిస్తూ, ప్రజల మనస్సును దోచుకొని ఒక విచిత్రమైన ఉదంతంలో భద్రగిరిపైన, సీతారాముల ఉనికిని తెలుసుకొని రామభక్తితో పరవశుడై తన సర్వస్వం త్యాగం చేసి రామభక్తిలో పండిపోయాడు. రామదాసు అయ్యాడు. భద్రగిరిపై సీతారాములకు ఆలయం నిర్మించాడు. అక్కడ సీతారాముల కళ్యాణోత్సవానికి శ్రీకారం చుట్టాడు. శ్రీరామనవమి వస్తుందంటే తెలుగు ప్రజ హృదయాలు రామభక్తితో ఉప్పొంగుతాయి. ఉత్సాహం గోదావరిలా సాగుతుంది

శ్రీరామనవమి సమస్త జగత్తుకు సౌభాగ్యం ప్రసాదించే పవిత్రమైన దినం. సనాతన ధర్మాన్ని స్థిరపరచిన మర్యాదా పురు షోత్తముడు శ్రీరామచంద్ర ప్రభువు. వాల్మీకి ద్వారా గాయత్రీ మంత్రాక్షరం బీజరూపంగా నిక్షిప్తం చేసి, 24వేల శ్లోకాలతో విస్తరించిన పవిత్ర గ్రంథరాజం శ్రీమద్రామాయణం. మానవీయ విలువలను యుగ యుగాలుగా పోషించి, జనావళిని సన్మార్గంలో నడిపిస్తోంది. శ్రీరాముని పుణ్యచరిత్రను శ్రద్ధాపూర్వకంగా భక్తిభావంతో చదివినా, విన్నా నిత్యమైన సుఖం తప్పక లభిస్తుంది.

**రామోవిగ్రహవాన్ ధర్మః ।**

ధర్మస్వరూపుడే రాముడు. ధర్మమే రాముడు. సీతారాములను భక్తిభావంతో ప్రసన్నం చేసుకొని, వారి ఆదర్శవంత గుణాలను మననం చేసుకుంటూ ఆచరించాలి. అప్పుడే శ్రీరామకృపకు పాత్రులం కాగలుగుతాం. అదే లక్ష్యంతో శ్రీరామనవమి వేడకను చేసుకోవాలి. చైత్ర శుక్ల పాడ్యమి నుండి నవమి వరకు తొమ్మిది రోజులూ శ్రీరామనవమి ఉత్సవాలు జరగాలి. స్త్రీ, పురుష, బాల, వృద్ధులు... అందరూ నిత్యం తమ ఇష్టాన్ని అనుసరించి శ్రీరామ మంత్రాన్ని 'రాం' అనే ఏకాక్షరిని గాని: 'శ్రీరామ ' అనే త్ర్యక్షరిని గాని; 'రామ' అనే ద్వి అక్షరిని గాని: 'రామాయ నమ: అనే పంచాక్షరం గాని: శ్రీరామ జయరామ జయ జయ రామ'అనే త్రయోదశాక్షరి మంత్రాన్ని గాని నియమ పూర్వకంగా శ్రీ రామనవమి తోమ్మిదిరోజులు జపించాలని శాస్త్రం చెబుతోంది. రోజూ 108 పర్యాయాలకు తక్కువ కాకుండా జపించాలి. సమయం,ఉత్సాహం ఉన్నవారు ఈ తొమ్మిది రోజుల్లో 'ఒక లక్ష' నామజపం చేయగలిగితే వారి మనోరథం నెరవేరుతుంది. రోజూ ఉదయం, సాయంత్రం నియమపూర్వకంగా సీతారాముల నామ సంకీర్తన చెయ్యాలి. స్వామిని చక్కగా పూజించాలి. హారతి సేవను సమర్పించాలి. శ్రీ మద్రామాయణం పారాయణ చెయ్యాలి. రామాయణ ప్రవచనం శ్రద్ధగా వినాలి. రోజూ ఉదయం వేళ తల్లి దండ్రుల పాదాలకు నమస్కరించాలి.

**మంగళార్థ మహీపాల నీరాజనమిదం హరే ।**
**సంగృహాణ జగన్నాథ రామచంద్ర నమోస్తుతే ॥**

– అని శ్రీసీతారామచంద్రులకు మంగళం పలుకుదాం.

"నమో దేవాధిదేవాయ రఘునాథాయ శార్జ్గిణే చిన్మయా వంతరూపాయ సీతాయా: పతయే నమ:" అంటూ నిరంతరం నవ వధూవరులుగా దర్శనమిచ్చే శ్రీసీతారాములను నిత్యం స్మరిద్దాం.

**– మదునూరి వెంకటరామశర్మ**

# GOVERNMENT OF TELANGANA
# ABSTRACT

Backward Classes Welfare Department – Adaptation of the list of Backward Classes Castes/ Communities and providing percentage of reservation in the State of Telangana – Certain amendments –Orders – Issued.

**Backward Classes Welfare (OP) Department**

G.O.MS.No. 16. Dated:11.03.2015

**ORDER:**

In the G.O. first read above, orders were issued adapting the relevant Government Orders issued in the undivided State of Andhra Pradesh along with the list of (112) castes/communities group wise as Backward Classes with percentage of reservation, as specified therein for the State of Telangana.

2. In the G.O. second and third read above, orders were issued for amendment of certain entries at Sl.No.92 and Sl.No.5 respectively in the Annexure to the G.O. first read above.

3. In the letters fourth and fifth read above, proposals were received by the Government for certain amendments in respect of the Groups A, B, C, D and E, etc., of the Backward Classes Castes/Communities as adapted in the State of Telangana.

4. After careful examination of the matter, Government have decided to accept the said proposals and accordingly hereby issue the following amendments to the orders issued in the G.O. first read above.

**AMENDMENTS**

In the orders issued in G.O.Ms.No.3, Backward Classes Welfare (OP) Department, dated : 14.08.2014:

1. for para 6, the following shall be substituted, namely:-

"6. The group-wise list (112) of Castes / Communities of Backward Classes pertaining to the State of Telangana, with the percentage of reservation is as follows:

| Sl.No. | Group | Sl.No. | Percentage of Reservation |
|---|---|---|---|
| 1 | A | 1 to 54 | 7% |
| 2. | B | 1 to 28 | 10% |
| 3 | C | 1 | 1% |
| 4 | D | 1 to 47 | 7% |
| 5 | E | 1 to 14 | 4% |
| | | TOTAL | 29% |

2. The Competent authorities and their jurisdictions to issue the Backward Classes Castes/Communities Certificates (in respect of Groups A, B, C, D and E) shall be as per G.O.Ms.No.2 , SCD (POA.A2) Dept., Dated:22.01.2015, which is as follows:

| Specified Community/ Caste | Competent Authorities | Jurisdiction |
|---|---|---|
| BC Groups – A, B, C, D and E – All communities referred by the Government of Telangana State belonging to Backward Classes / communities / Castes | All Tahasildars in the state of Telangana, not below the rank of DeputyTahasildars | Within the territorial jurisdiction of a Mandal |

3. The Annexure to the said G.O. shall be substituted with the Following ofg Annexure.

**ANNEXURE**

(Group wise list of Backward Classes Castes / Communities in the State of Telangana and the orders / Government Orders from 1970)

(Para 5 of G.O. Ms.No. 3, BCW (OP) Department dated 14.08.2014.)

**STATE LIST OF BCs**

(List of BCs of Telangana State)

**GROUP-B**

(Vocational Groups)

**17. Padmasali (Sali, Salivan, Pattusali, enapathulu, Thogata Sali)**

A copy of this order is available on the Internet and can be accessed at:- http://www.goir.telangana.gov.in/

**-Chief Editor**

# GOTHRAMS


Most of our Kulabanduvulu requesting to publish theGothrams of our community. The following Gothrams are gathered by Sri Poonumalli Peethaambaram from Saalihotra Maharshi Puraanam, which is preserved at Adayaar Library in Chennai.

**1) Shyamunika Mahamuni** : Jallepalli , **2) Agastya Mahamuni :** Madugula, Samudram, Siddhi, Karaari Vithala, Siddha, Aatla, Bolla, Saada, Maaram, Visvakaviswa , **3) Aruna :** Kaashi, **4) Angeerasa: 5) Maarkandeya:** Mallikarjanam, Hetchina, Vadigi, **6) Parashara:** Achchula, Arava, Padmishetty, Tirupathy, Guddala, Sesooru, Daasari, Paalishetty, Pillaari, Bemmera, Pekala, Paamayapilla, Kalishetty, Kadishetty, Giriraju , **7)Mareechi:** Krishnagiri, **8) Aatreya:** Kanaparthy, Srirangam, Kaanaani, Saaketam, Koppaala, **8) Idma:** Kuntaladesham, **9)Ooshna:** Jantram, **10) Udanka:** Aadisutram, **11) Mallikadesham** , **12) Upamanyu: Katta, 13) Dadheechi** : Jagannadham, **14) Oordhva:** Uttareeyam, **15) Sumanta:** Chiluka, **16) Kanva:** Allupallu, Paithani, **17) Mounjayana:** Srungaram, **18) Kaashyapa:** Gedda, Srilanka, Vrushabhadri, Maram, Rudra, Basva, Addaa, Chaduvula, Veeramalla, Yallari, Jaganti, Rudala, Maarani, Sirilenka, **19) Viswamitra:** Poalani, Potla, Heymagiri, Pottaa, **20) Bhargava :** Vadishetty, Adda, Gangapatnam, Kabbi, Heymadri, Poonjaari, Ramayanam, Pachchalla, Ponapati, Gudibanda, **21) Koundinya:** Paalepu, Govindu, Kondaaru, Dharmapuri, Koaneti, Doppaakotam, Mallaki, Kuvindu, Guntuku, Dubaakula, **22) Kouthsa:** Aaroham, **23) Kupitha:** Vrushabhadvajam, **24) Doorvasa:** Maayuvam, Mayooram **25) Kaumanda:** Ayindram, **26) Mandapaala:** Koona, Yadlapalli, Koonani, Aaryavartanam, **27) Saalihoatra:** Chitrashaalam, **28) Koushika:** Shaalikam, **29) Maandavya:** Jambukam, **30) Vaatsaayanaha:** Jantram, **31) Gaargeya:**

Dunna, Sootram, Pachchilla, Pammina, Mandula, Yaamala, **31)Gangeya:** Allamsetti, **32) Jahnoo:** Kurushoulam, **33) Jaabaali:** Pellooram, **34)Gaalava:** Indraanam, **35) Pylava:** Indragopuram, **36) Gaalavara:** Eeshaanyam, **37) handrashaalam, 38) Gouthama:** Ungaraala, Keydaaram, Pallem, Viswaa, Karri, Bandaaru, Issaa,**38/A) Vashishta :** Meghavaram, Vadige, Parupalli, Malipeddi, Hoesooru, **39) Shoundilya:** Poonamalli, Goadaaram, Duggu, Danda, Soukari, Souki, Thugabu, Vadiga, Pasupula, Panda, Nagaraju, Yetchinu, Yetchina, Sandula, Pandi, Poonumalli, **40) Janaka**: Kondaveeti, Kondaveti, Kondeti, Padaga, **41) Jamadagni:** Gouthama, **42) Srivatsa:** Yamana, Nellooru, Baalaapuram, **43) Jaimini:** ommeram, **44) Vaishampayana:** Raatram, **45) Vaarsheya:** Loksham, **46) Meadhaavidhi:** Kattari, **47) Pippalaayana:** Girijaatam, **49) Bhageeratha:** Maheepathi, **50) Bharadwaaja:** Koalamudi, Laarukam, Vadaga, **51) Matanga:** Chenthaa, Kaalim, Chintaa, **52) Maitreya:** Bhaavukam, **53) Moudhgalya:** Moapooru, Gaarudam, Krottapalem, Heymantri, **54) Vaalmeeka:** Jahnooteeram, **55) Vaamadeva:** Valtaani, Yaalla, Baadaaram, Kondaaru, **56) Vyaasa:** Ghanapatla, **57) Sharabhanga:** Ambujam, **58) Shounaka:** Sheshaadri, Vrushabham, Kaapula, Raajaapantula, Dumpa, Koorilla, Kaamaala, **59) Shuka:** Kabba, Koarukonda, **60) anjaya:** Bangaalam, **61) Sanakasanandana:** Paalishetty, Pundru, Thigiti, Thinti, **62) Shoubari:** Souvarnam

## APPEAL

We appeal to all the community members to give donations generously to our Sangham to do more activities. The donations can be made by DD / Cheque in favour of **AKHILA BHARATHA PATTUSALI SAMKSHEMA SANGHAM** payable at Hyderabad to the following address: ABPSS, G-4, Diamond Towers, S.D.Road, Secunderabad - 500003




**Postal Regn. No.H/SD/297/15-18** **RNI Regn. No.70432/1998**

**Owned Printed & Published by J. MURALIDHARA RAO, President For AKILA BHARATA PATTUSALI SANKSHEMA SANGAM**
**Designed and Printed by at RAMESH GRAPHICS, R.P. Road, Secunderabad - 500 003.**
**Chief Editor : CA A. KESAVA RAO, Cell : 9849062077**

## BOOK-POST

From :
**PATTU JYOTHI**
G-5, Diamond Towers, S.D. Road,
Beside Belson Taj Hotel,
Secunderabad - 500 003.
Ph : 040 - 27815222